19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు : 8

## ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీతో ప్రత్యేక సమావేశం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 29 :** ఈ సందర్బంగా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చించానని,త్వరగా పనులు పూర్తీ చేసి మా మెట్ పల్లి ప్రాంత ప్రజలకు అందుబాటులో తేవాలని కోరడం జరిగిందన్నారు.ఆస్పత్రిలో మందుల కొరత ఉండటంతో వెంటనే టీ ఎస్ ఎం ఐ డి సి అధికారులతో మాట్లాడి వెంటనే మందుల కొరత లేకుండ చూడాలని కోరారు.ఆస్పత్రిలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా, గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని డి ఎం హెచ్ ఓని కోరారు.జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపెర్డెంట్ తో మాట్లాడి మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి మరింత మంది వైద్యులని కేటాయించాలని అన్నారు.ఇప్పటికే పదుల సంఖ్యలో అసెంబ్లీలో మరియు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి ఆస్పత్రి నిర్మాణం పూర్తీ చేయాలనీ కోరారని.నూతన ఆస్పత్రి పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభం అయితుందని ఆశాభావం వ్యక్తం చేసారు.పేద ప్రజలందరూ ఆస్పత్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

◆పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 29 :** ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత ...ఆత్మీయత కనిపిస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మున్ను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజన్ మాసమని అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.సుమారు 600మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మున్ను,జంగిలి కిషోర్‌లనుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సూర్, మైనార్టీ నాయకులు షాకీర్, మసూద్,మోభిన్, బాబా,ఖలీల్,శంశీర్,నబి సాబ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, మాజీ సర్పంచ్ ఎద్దండి భూమ రెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,పొన్నం శ్రీకాంత్, నరేష్, నాగరాజు,రాకేష్ నాయక్,రాజేష్,సంతోష్,మైనార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## అధికారులంతా జవాబు దారితనంతో పని చేయాలి

◆రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు

◆మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక

◆ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా

◆తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ , (రామగిరి, మంథని)మార్చి 29 :** చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డీఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ

2లో

## సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలే తమ లక్ష్యం


◆గాయత్రి బ్యాంక్ సిఈఓ వనమాల శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలే తమ లక్ష్యమని గాయత్రి బ్యాంక్ సిఈఓ వనమాల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో మరో 15 నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని తెలిపారు.అందరి ఆదరాభిమానాలతో, 11-09-2000 రోజున జగిత్యాల కేంద్రంగా ప్రారంభించబడిన ది గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంకు, నేటికి రూ.1779. 15 కోట్ల డిపాజిట్లు,రూ.1339.55 కోట్ల ఋణనిలువ కలిగి రూ. 3118.70 కోట్ల వ్యాపారాన్ని సాధించి 7,88,304 మంది ఖతాదారుల మన్ననలతో, మల్టిస్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకుగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 62 బ్రాంచీలతో సేవలందిస్తున్నామన్నారు.గత 24 సంవత్సరాలుగా,గాయత్రి బ్యాంకు సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా, ప్రజల ఆదరాభిమానాలతో దినదినాభివృద్ధిచెందుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోగలిగామన్నారు. ఈ ఆర్ధికసంవత్సరంలో ఇప్పటి వరకు 26 నూతన బ్రాంచీలను ప్రారంభించుకొని, మరో 6 బ్రాంచీలను కలిగియున్న యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి బ్యాంకును విలీనం చేసుకోవడం ద్వారా మొత్తం 62 బ్రాంచీలను కలిగి ఉండగా మరో 4 బ్రాంచీలు ఎప్రిల్, మే మాసంలలో ప్రారంభించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా 66 బ్రాంచీలతో, సమగ్ర పర్యవేక్షణ కోసం 5 రీజియన్లుగా విభజించి వాటికి అనుభవం గల అధికారులను రీజియన్ మేనేజర్ లుగా నియమించడం జరిగిందన్నారు. రాబోవు ఆర్థిక సంవత్సరం అనగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు నూతనంగా మరో 15 బ్రాంచీలను ఏర్పాటుచేయుటకు అనుమతించడం జరిగిందని, ఈ 15 బ్రాంచీలను 2026 మొదటి అర్ధవార్షికంలోగా ప్రారంభించుటకు మేనేజ్మెంట్ కృతనిశ్చయంతో ఉందని, తద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి మొత్తం 81 బ్రాంచీలతో బ్యాంకింగ్ సేవలను అందించబోతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ బ్రాంచీల నెట్వర్క్ దక్షిణ భారతదేశం లోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో

2లో

## అంతర్రాష్ట్ర సైబర్ నిందితుడిని పట్టుకున్న సైబర్ పోలీసులు



**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మార్చి, 29 :** ఇన్వెస్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న - సైబర్ నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది.కరీంనగర్ పట్టణంలో నివసిస్తున్నటువంటి బాధితుడికి సోషల్ మీడియా ప్లాట్ఫారం అయినటువంటి ఇంస్టాగ్రామ్ లో ఇన్వెస్ట్మెంట్ కు సంబంధించినటువంటి ప్రకటన చూసి ఆ ప్రకటనతో ఆకర్షితుడై జులై 2024 నుంచి ఇన్వెస్ట్మెంట్ పెట్టడం ప్రారంభించాడు.ఇన్వెస్ట్మెంట్ పెట్టే క్రమంలో మొదటగా పెట్టినటువంటి వెయ్యి రూపాయలకు రెండు వేల రూపాయల వరకు లాభం రావడం జరిగింది. బాధితుడు సైబర్ నేరగాళ్లు మొదట

2లో

## ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ అడ్లూరి




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 29 :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం మజీద్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన చేశారు. అనంతరం వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెనుగుమట్లలో పశువైద్య శిబిరం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 29 :** గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో శనివారం వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 400 పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్, ఉపాధ్యక్షుడు పురపాటి రాజిరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ వి.అనూషా, గ్రామ కార్యదర్శి సతీష్, ఏఎంసి కార్యదర్శి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నర్సింహస్వామిని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి



**చురకలు విలేకరి, బీర్పూర్, మార్చి 29 :** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మినర్సింహస్వామివారిని శనివారం జగిత్యాల జిల్లా న్యాయమూర్తి నీలిమ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నీలిమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా. ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్ద సంతోష చార్యులు, మధకుమారాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ రఘు, ఎస్ఐకుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మారేడుపల్లిలో పౌరహక్కుల దినోత్సవం



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 29 :** ఎండపల్లి మండలంలోని మారేడుపల్లి గ్రామంలో శనివారం రెవెన్యూ అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అన్వేష్, పంచాయితీ కార్యదర్శి హఫీజ్లు మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయమని. గ్రామంలో అందరు కలిసి మెలసి ఉంటూ అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి మనోజ్, ఏఎస్ఐ మునీర్, హాస్టల్ వార్డెన్అప్జల్, మాజీ సర్పంచ్ గంధం లక్ష్మినారాయణ, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్త హరిత, సిఏ లక్ష్మి, విఓఏ రజిత, కారోబర్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా జవాబు దారితనంతో పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీ రింగ్ కళాశాల,హార్టికల్చర్ యూనివర్సి టీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభి వృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. అనంతరం రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు కమాన్ పూర్ తహ సిల్దార్ ఎం వాసంతి రామగిరి తహసి ల్దార్ సుమన్ ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ ఏసిపి మడత రమేష్ సిఐ ప్రసాద్ స్థానిక ఎస్సై ప్రసాద్ . రవళి తో సింగల్ చైర్మన్ భాస్కరరావు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి గిర్దవా రవళి సీనియర్ అసిస్టెంట్ సతీష్ ముత్యాల దామోదర్ అంబెరు శ్రీనివాస్ పటేల్ బొల్లెపల్లి శంకర్ గౌడ్ ఆకుల ఓదెలు ఖడ్గం రవీందర్ తొగరి అశోక్ గాండ్ల మోహన్ సుర సమ్మయ్య కుక్క రవి పీట్ల గోపాల్ వలకొండ శంకర్ రాచకొండ శ్రీనివాస్ బొల్లెపల్లి రాజకుమార్ ,రమేష్ జంగిలి కుమార్ మల్యాల మహేష్ లల్లు సాయిరాం పంజా సంబంధిత అధికా రులు,ప్రజాప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ నిందితుడిని పట్టుకున్న సైబర్ పోలీసులు

**మొదటి పేజీ తరువాయి...** పంపించినటువంటి లాభాన్ని మరియు వారి యొక్క మాటలను నమ్మి వారు చెప్పినటువంటి బ్యాంక్ అకౌంట్లో ఏడు దఫాలుగా లోన్ సైతం తీసుకొని దాదాపు నలభై లక్షల తొంభై వేల రూపాయల వరకు ఇన్వెస్ట్మెంట్ పెట్టడం జరిగింది. నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి ఆగస్టు మాసంలో సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కేసు విచారించే సమయంలో నేరస్తులు గుజరాత్ రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించడం జరిగింది. సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి తన యొక్క సిబ్బందితో గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లాకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి నితిన్ దేవచంద్ భాయ్ గజేరాని ఈ నెల 27వ తేదీన పట్టుకోవడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ జిల్లా కోర్టు అనుమతితో అక్కడి నుంచి ట్రాన్సిస్ట్ వారెంట్ పైన ఈ రోజు కరీంనగర్ కోర్టులో హాజరు పరిచి నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కేసులో నిందితునికి సహకరించిన వ్యక్తుల పైన గుర్తించి త్వరలో వారిని కూడా పట్టుకోవడం జరుగుతుందని పోలీసు వారు తెలిపారు..నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు సూరత్ జిల్లా లో ఇన్వెస్ట్మెంట్ వ్యాపారం చేస్తునట్లు నటించి ఆర్బిఎల్ బ్యాంకు నుంచి %ఎచీదీ నూవీజు జూా=జు% పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం బాధితుడు ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ కు డబ్బులు పంపారని విచారణలో తెలిపారు. వీరు ఉపయోగించిన ఆర్బిఎల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 19 వరకు కేసులు ఇప్పటికే గుర్తించామని, తెలంగాణ రాష్ట్రంలో రెండు జిల్లాలలో అదేవిధంగా అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్ మరియు కేరళ రాష్ట్రంలో కూడా ఇతని పైన కేసులు ఉన్నాయని సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించినటువంటి సైబర్ క్రైమ్ డి.ఎస్.పి నరసింహారెడ్డి ని, ఆర్ఎస్ఐ దినేష్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వసీం అక్రమ్, రాజేందర్, కేశవ్ మరియు అరుణ్ లను తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్ అభినందించడం జరిగింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్వెస్ట్మెంట్ పేరుతో, ట్రేడింగ్ పేరుతో వస్తున్నటువంటి సోషల్ మీడియా ప్రకటనల పైన అప్రమత్తంగా ఉంటూ వారికి ఎలాంటి సమాచారాన్ని పంపివ్వకూడదని, ఇన్వెస్ట్మెంట్ పెడుతూ డబ్బులను పోగొట్టుకోవద్దని, గుర్తు తెలియనటువంటి అప్లికేషన్ ఫైల్స్ ను డౌన్లోడ్ చేసి ఇన్వెస్ట్మెంట్ పెట్టకూడదని పోలీసు అధికారులు సూచనలు జారీ చేసారు.

# సత్వర, నమ్మకమైన బ్యాంకింగ్ సేవలే తమ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...** అత్యధిక బ్రాంచీల నెట్వర్క్ మొదటి స్థానంలో నిలిచామని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అనుమతించబడిన నూతన బ్రాంచీల వివరాలు తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కొడిమ్యాల, నిజామాబాద్ జిల్లాలో బోధన్, మోర్తాడ్, హన్మకొండ జిల్లా లోపరకాల, వరంగల్ జిల్లాలో నర్సంపేట్,ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, మధిర, వైరా, నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో మంగళగిరి, తెనాలి, పొన్నూరు, పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, పిడుగురాళ్ళ మొత్తం 15 బ్రాంచీలలో 10 బ్రాంచీలు తెలంగాణాలో, 5 బ్రాంచీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ 81 బ్రాంచీలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేయడానికిగాను మరో రెండు రీజియన్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, అలాగే సూక్ష్మ పర్యవేక్షణ కోసం హెడ్ ఆఫీస్ యందు అయిదు డిపార్ట్మెంట్లను ఏర్పాటుచేసుకొని, అనుభవం గల అధికారులను నియమించుకోవడం జరిగిందన్నారు. అలాగే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ రాష్ట్రంలోని సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ప్రప్రథమంగా పూర్తిస్థాయి లో ఏఈపిఎస్, మొబైల్ బ్యాంకింగ్, ఐఎంపిఎస్, యూపీఐ సేవలను, ఆర్టీజిఎస్ /నెఫ్ట్ , ఎటిఎం , ఏపీబిఎస్, సీటిఎస్, క్లియరింగ్ , ఏసిహెచ్,డెబిట్ , ఏసిహెచ్ క్రెడిట్,ఈబీటీ,ఈసిఎస్, మైక్రో ఎటిఎం, సేవలను వినియోగదారులకు అందిస్తున్నామన్నారు. 2000 ఏడాదిలో ప్రారంబించబడిన గాయత్రి బ్యాంకు 2025 వ సంవత్సరంతో 25 సంవత్సరాలతో సిల్వర్ జూబ్లీ సంవత్సరాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా 444 రోజులకు 8.80శాతం వడ్డీతో, సిల్వర్ జూబ్లీ ప్రత్యేక డిపాజిట్ పథకమును తేదీ: 17-09-2024 న ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం క్రింద రూ. 143 కోట్ల 78 లక్షల డిపాజిట్లను సేకరించడం జరిగిందన్నారు. అన్ని శాఖల క్రింద 338 బ్యాంకింగ్ కరస్పాండెంట్ లను నియమించి ఏఈపిఎస్, మైక్రో ఎటిఎం , ఐఎంపిఎస్ , వంటి సేవలను వినియోగదారుల చెంతకు అందిస్తున్నామని, అలాగే త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్, డైరెక్ట్ ఆర్.టి.జి.ఎస్ వంటి సేవలను ప్రారంబించబోతున్నామన్నారు.. బ్రాంచీల విస్తరణతో పాటుగా 2026 మార్చి నాటికి 10 లక్షల క్లైంటేల్ బేస్ ను సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఈ అభివృద్ధికి కారణమైన 7 లక్షల 88 వేల మంది వినియోగదారులకు, భారతీయ రిజర్వు బ్యాంకు అధికారులకు, సహకార అధికారులకు, శ్రేయోభిలాశులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ రామ్ సత్యనారాయణ, జనరల్ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.హెచ్. కృష్ణా రెడ్డి , బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది ఎందుకు జరుపుకుంటారు ?

-ఉగాది పచ్చడి ప్రాముఖ్యత ఏంటి ...?
-ఉగాది పండుగ నాడు పంచాంగ శ్రవణం ఎందుకు చేయాలి..?
-పంచాంగ శ్రవణ ఫలితం... ఆదాయ-వ్యయం ఎంత?





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (29) :** ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్విదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు.క్రోధి నామ సంవత్సరానికి స్వస్తి పలికి విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి ఇప్పుడు తెలుసుకుందాం.శ్రీ కళ్యాణ గుణావహం రిపు హరమ్ దుస్వప్న దోషాపహమ్

**గంగా స్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యంనృణాం ఆయుర్వృద్ధిదముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం**

నానా కర్మసుసాధనం సముచితం పంచాంగ మా కర్ణ్యతామ్ ఉగాది పండుగ నాడు సూర్యోదయం కంటే ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి కుల దైవము ఇష్టదైవమును ఆరాధన నూతన సంవత్సరము నామధేయముతో సంకల్పం చెప్పుకొని పూజించాలి. భగవంతునికి ఉగాది పచ్చడి భక్ష్యములు పిండి వంటలు నివేదన చేయడం. ధ్వజమును పూజించి ధ్వజారోహణ చేయడం. పంచాంగ శ్రవణం చేయడం మన ఆచారం. పంచాంగము అనగా తిథి వార నక్షత్ర యోగ కరణములను కలిగి ఉండినది. ఉగాది రోజు సాయంకాల సమయంలో దేవాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం చేయడం వలన విశేష ఫలితములు మనకు సంప్రాప్తించునని దీనిలో భాగంగా మనకు శుభం కలుగుతుందని సద్గుణాలు అలబడతాయని శత్రువులు నశిస్తారని అనగా మన ఆంతరంగిక శత్రువులు అరిషడ్వర్గాలు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలు నశిస్తాయని మరియు బహిరంగ శత్రువులు కూడా నశిస్తారని గంగా స్నానం వలన కలిగే విశేష పుణ్యము కలుగుతుందని గోదానం వలన వచ్చే మహా పుణ్యం వస్తుందని ఆయుష్షు వృద్ధి అవుతుందని సత్సంతానము కలిగి వంశాభివృద్ధి కలుగుతుందని మనం చేపట్టే కార్యాలు ఎప్పుడు ఎలా చేయడం వలన కార్యసిద్ధి కలుగుతుందో పంచాంగ శ్రవణం వలన మనకు సిద్ధిస్తుందని ఋషి వాక్యము. ఇది మన సనాతన సంప్రదాయము. ఈ పంచాంగమునందు గ్రహణములు వాటి వివరములు మౌర్య నిర్ణయములు కర్తరి నిర్ణయములు శుభాశుభ ముహూర్తాలు సకల శుభకార్యాదుల ముహూర్త నిర్ణయము రాశుల ఫలితములు ఆదాయ వ్యయ ఫలితములు ఇలా వీటిని ముందుగా తెలుసుకోవడం వలన మనము భగవంతుని ఆరాధన చేసి ఆ చెడు ఫలితములను నివారించుకోవటానికి మనకు సూచనప్రాయముగా తెలుసుకోవచ్చు గ్రహ స్థితిలో మార్పు ఉండదు కానీ భగవద్ ఆరాధన వలన జప తర్పణ దాన హెూమ ఫలితముల వలన ఆయా గ్రహములకు శాంతి జరిపించుకోవడం వలన ఆ బాధలు తగ్గించుకొనుటకు అవకాశం ఏర్పడుచున్నది.

**ఉగాది ఎందుకు జరుపుకుంటారు: -**

చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకాసురుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత ఋతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు.శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారి ఉగాది గా వ్యవహారంగా స్థిరపడింది.

**ఉగాది పచ్చడి:**

ఉగాది పచ్చడి మన సంప్రదాయానుగుణంగా బెల్లము కొత్త కారము చింతపండు ఉప్పు వేప పువ్వు మామిడి ముక్కలు వీటిని మేలవించి సిద్ధం చేసినదే ఉగాది పచ్చడి ఇది ఆరు గుణములకు హేతువు. అది రీతిగా అరిషడ్వర్గములను రూపుమాపుటకు మనలో మానవత్వాన్ని ఇనుమడింప చేయడానికి ప్రతీకగా నిలుస్తుంది.మన తెలుగువారు ఈ ఉగాది నుండి వసంత నవరాత్రులు గా శ్రీరామునివరాత్రులు, శ్రీ దేవి ఉపాసకులు నవరాత్రులు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం.తెల్గుగువారే కాకుండా మరాఠీలు కూడా ఈ రోజు 'గుడిపడ్వా'గా, తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతో, సిక్కులు 'వైశాఖీ'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్' గా జరుపుకుంటారు.

**ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి...**

షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.

బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీక

ఉప్పు- జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం

వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలు

చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు

పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు

కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు

**ఆలయాలలో ఉగాది ఉత్సవాలకు ఏర్పాటు..**

తెలుగు క్యాలెండర్ ప్రకారం వచ్చే మెదటీ పండగ ఉగాది అదివారం పండగ నిర్వహణ కోసం అలయకమిటీ సభ్యులు, భక్తులు హిందూ దేవలయాలను చలుపందిల్లు,మామిడి అకు,పుల తో డేకరేషన్ చేసీ పంచంగ శ్రవణం కోసం సిద్ధం చేశారు. అలాయలలో భక్తులు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించి పంచంగ శ్రవణం లో పాల్లోంటారు. మరికొన్ని గ్రామలలో ఉగాది సందర్భంగా జాతర వేడుకలు, అన్నదాన కార్యక్రమాలు జరగనున్నయి

**సాయంకాల సమయంలో దేవాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం**



ఉగాది పండగ పర్వదిననా సాయంత్రం అలాయలలో పంచాంగ శ్రవణం అర్చకులు నిర్వహిచటం అనవాయితి. అలయాలు భక్తుల తాకిడి తో కిక్కిరిసి పోతాయి.తెలుగు క్యాలెండర్ ప్రకారం హిందువులంత ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకోవాలి.

**నారంబట్ల హరిప్రసాద్ శర్మ వేధ అర్చకులు**

## ధాన్యం విక్రయించేందుకు రెండు గ్రామాల మధ్య వివాదం



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి మార్చ్ 29 :** మల్లాపూర్ మండలం మొగిలిపేట, నడకుడా గ్రామాల సరిహద్దు వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది. శనివారం మొగిలిపేట గ్రామస్తులు ధాన్యం విక్రయించేందుకు వివాదాస్పద స్థలాన్ని చదును చేయడంతో విషయం తెలుసుకున్న నడకుడ గ్రామస్తులు రావడంతొ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రెవెన్యూ, పోలీస్ శాఖ వారు సంఘటన స్థలానికి వచ్చారు. మల్లాపూర్ తాసిల్దార్ వీర్ సింగ్ రెండు గ్రామాల సరిహద్దు వివాదాన్ని పరిష్కరిస్తామని అన్నా కాని శాంతించకపోవడంతో ఆర్డిఓ శ్రీనివాస్, డిఎస్పి రాములు, మెట్‌పల్లి, కోరుట్ల సిఐలు అనిల్ కుమార్, సురేష్ బాబు ఆయా సర్కిల్ పరిధిలోని ఎస్సైలు కూడా పోలీసు సిబ్బందితో వచ్చి రెండు గ్రామాల ప్రజలు ఎలాంటి తొందరపాటు చర్యలు చేపట్టకుండా వారికి నచ్చ చెప్పారు. అనంతరం మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీన గ్రామ సరిహద్దుల సర్వే చేయించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీనితో రెండు గ్రామాల ప్రజలు ఆందోళన విరమించారు.

## కళ్యాణ లక్ష్మి , సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మార్చ్ 29 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన 8,74,000/- ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయల విలువగల 43 సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు.. 700,812/-ఏడు లక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయల విలువగల ఏడు కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

## పోచమ్మ గుడి దగ్గర నీటి వసతిని కల్పించిన కాంగ్రెస్ నాయకుడు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 29 :** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద దాదాపు 8 సంవత్సరాల క్రితం నిర్మించిన అటువంటి వాటర్ ట్యాంక్ అసంపూర్తిగా పనులు చేసి నిలిపివేయగా గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు రాగుల పర్శరాములు గౌడ్ తన సొంత డబ్బుతో దాదాపు 15 వేల తో పోచమ్మ గుడి వద్ద నిరంతరం వాటర్ ఉండేలా మామిడి రాజయ్య వ్యవసాయ బావి నుండి వాటర్ లైన్ వేసి అసంపూర్తిగా నిర్మించినటువంటి వాటర్ ట్యాంక్ కి మరమ్మత్తుల చేపట్టి ప్రజలకు,భక్తులకు పోచమ్మ గుడి వద్ద నిరంతరం నీటి సౌకర్యం ఉండే విధంగా చేయడం జరిగింది.గ్రామ ప్రజలు,భక్తులు పర్శరాములు గౌడ్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**-జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంత మని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావు అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన ఎస్.ఐ మన్సూర్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ గంగరాజు లను శాలువా,పులమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన అదనపు ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్ఐ మన్సూర్ ఖాన్, 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన హెడ్ కానిస్టేబుల్ గంగరాజుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేణు, పదవి విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు హక్కులు సాధించుకోవాలి

**-సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలి**

**-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో శనివారం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం భూమేశ్వర్ మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించు కోవాలన్నారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అను కూలంగా మార్పులు చేసుకునే నిబం ధనలు ఉన్నాయని దేశవ్యాప్తంగా ఒకే పద్దతిలో ఉండాలని సభ్యులు నమోదు, సభ్యులకు గుర్తింపు కార్డులు, సభ్యత రెన్యూవల్స్, ప్రమాద, నష్ట పరిహారంతో పాటు,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ వలస కార్మికులు ఎక్కడైనా వర్తిం చే విధంగా గుర్తింపు కార్డులు ఉండాల ని తెలిపారు.సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించు కోవాలని అన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం 2018 నుండి సంక్షేమ బోర్డుకు పాలకవర్గం లేకుండా కార్మిక శాఖ అధికారులతో నడుపుతూ సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాల కు మళ్ళించకుండా వారికే చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ప్రతి కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని కోరారు.అర్హులైన కార్మికులకు నూతన లేబర్ కార్డులు జారీ చేయాలని సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలిని యాక్సిడెంట్ డెత్ 10 లక్షలు ఇవ్వాలిని తంబు సిస్టం రద్దు చేయాలిని పేర్కొన్నారు.అనంతరం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా..సుంకే ప్రకాష్, ప్రధాన కార్యదర్శి తోట గంగయ్య (గంగాధర్ ), ఉపాధ్యక్షులుగా రాచర్ల రాజయ్య, శ్రీరాం నర్సయ్య, కోశాధికారి తోట జనార్దన్, సంయుక్త కార్యదర్శిలుగా బొల్లం రవి, పాదం రాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీరాం పోచయ్య,దావుల లచ్చయ్య, బాలే చంద్రయ్య, బోనగిరి లక్ష్మణ్, గాజుల రాయనర్సయ్య,పెంచల సత్తన్న,సుంకే లక్ష్మీరాజం,అల్లకట్ల లచ్చయ్య, లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆత్మకూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పండుగల నేపథ్యంలో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలి

**-వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మార్చి29:**శ్రీరామనవమి, ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో పట్టణం లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మున్సిపల్ కమిషనర్,అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో జగిత్యాల పట్టణం లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఎక్కడె క్కడ సమస్య ఉంది వార్డు లో నీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆరా తీశారు.క్షేత్రస్థాయి లో వార్డులలో పరిశీలన చేయటం ద్వారా సమస్యలు దృష్టికి వస్తాయ న్నారు.డబల్ బెడ్ రూం ఇండ్ల లో నివసిస్తున్న ప్రజలకు వేసవి లో నీటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోవాన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, నాయకులు ఆదువాల లక్ష్మణ్,పొద్ది రామ్మోహన్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,టీపీవో శ్రీనివాస్ ,టీపీఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 29 :** రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ వైద్యులకు సూచిం చారు. శనివారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి నూతన భవనం గురించి అసెంబ్లీలో చర్చిం చానని,త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. టి జి ఎ ఐ సి అధికారులతో మాట్లాడి త్వరగా ఆక్సిజన్ ప్లాంట్ ఇన్స్టాల్ చేయాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే ఏ పేషెంట్ కు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.త్వరలో ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి ఆసుపత్రికి అవసరమయ్యే శానిటేషన్ స్టాఫ్ ను నియమించాలని కోరుతానని తెలిపారు. డయాలసిస్ పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సూపరిండెంట్ తో మాట్లాడి బిడిఎస్ దంత వైద్యులు ఉన్నందున వారికి అవసరమయ్యే పరికరాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ సునీత, డాక్టర్ లక్ష్మీ , డాక్టర్ వినోద్ పాల్గొన్నారు.



## ఇఫ్తార్ పార్టీలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 29 :** మెట్ పల్లి బిస్మిల్లా మజీద్ పాత బస్టాండ్ లో రంజాన్ పండుగ పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు ఇఫ్తార్ పార్టీ లో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు లబ్ది చేకూర్చే పథకాలు ఎన్నో ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, సోయల్, తాలహ,అవేజ్ ,షేక్ మమ్మద్,చర్లపల్లి రాజేశ్వర గౌడ్,సర్వాగౌడ్ ,అల్లూరు మహేందర్ రెడ్డి,షకీల్.వసీం బిజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు ఉగాది



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 29 :** జగిత్యాల జిల్లామండల కేంద్రం వెల్గటూర్ లోని శ్రీ చైతన్య పాఠ శాలలో శనివారం ముందస్తు ఉగాది నూతన తెలుగు సంవ త్సర సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.షడ్రుచుల ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ సతీష్ మాట్లాడుతూ చైత్ర శుద్దపాడ్యమి రోజున జరుపుకు నే ఉగాది తెలుగువారి మొదటి పండగ,ఈరోజే తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమౌతుంద ని పేర్కొన్నారు. బ్రహ్మదేవుడు సకలచరాచర జీవరాసిని నేడే సృష్టించాడని,చైత్రమాసాన్ని మధుమాసం అని కూడా పిలు స్తారని, నూతన జీవనానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారని తెలిపారు. షడ్రుచుల ఉగాది పచ్చడి కారం,చేదు,తీపి పులుపు, వగరు, ఉప్పు,వంటి షడ్రుచుల సమ్మేళనమని,షడ్రు చుల పచ్చడి అంతరార్థం ఈ సంవత్సరమంతా మన జీవితం లో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞత సాధించ డానికేనన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి శహిదొద్దీన్, వైస్ ప్రిన్సిపల్ ఏ జ్యోతి, రాజేష్ శ్రావణి, సమత, మమత,శిరీష, సువర్ణ, కార్తిక, శిరీష, సాహితి, నవ్య, అంజలి, అనూష, అందాలు, మంజు భార్గవి, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు నిత్యావసర సరుకులు అందజేత



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడు పెల్లి గ్రామంలో అనాధ పిల్లలైన బిట్టుకు హర్షిని, అశ్విత్ ల పేద కుటుంబానికి తెలుగుదేశం అభి మాని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సము ద్రాల రమేష్ గుప్తా శనివారం ఒక రైస్ బ్యాగు, నిత్యవసర సరుకులు అందించి ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ అనాద పిల్లలను ఆదు కోవడానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅరకిల్ల అరవింద్, దొంపల్లి హరీష్, కుమార్,సరూప రాజయ్య, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఫిత్రా.. పరమార్థం...!



పవిత్ర రమజాన్ మాసంలో ఆచరించబడే అనేక ఆరాధనల్లో 'ఫిత్రా' ఒకటి. ఫిత్రా అన్న పదం ఇఫ్తార్ నుండి వచ్చింది. ఫిత్ అంటే శాబ్దిక అర్థం ఉపవాస విరమణ అన్నమాట. 'సదఖయే ఫిత్' అంటే రోజా విరమణకు సంబంధించిన దానం అని అర్థం. ధర్మ శాస్త్ర పరిభాషలో "సదఖయే ఫిత్' అంటే ఉపవాస దీక్షలు పాటించేటప్పుడు జరిగిన లోపాలకు, పొరపాట్లకు పరిహారంగా రమజాన్ నెలలో విధిగా చెల్లించవలసిన దానం అన్నమాట. రోజాలు విధిగా నిర్ణయించిన నాటి నుండే ఫిత్రాలు కూడా తప్పనిసరిగా చెల్లించాలని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆదేశించారు. ఆ కాలంలో ప్రజలు ముఖ్య ఆహారంగా వినియోగించే పదార్థాలనే పరిగణనలోకి తీసుకొని ఫిత్రాలు చెల్లించేవారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(ర) ఇలా చెప్పారు: "ప్రవక్త వారి కాలంలో మేము ఈదుల్ ఫిత్ (పండుగ) దానంగా ఒక 'సా' పరిమాణమంత పదార్థాలను ఇచ్చే వాళ్ళం. ఆ కాలంలో యవలు, ఎండుద్రాక్ష, ఖర్జూరం, జున్ను తదితరాలు ముఖ్య ఆహార పదార్థాలుగా ఉండేవి. "'సా' అంటే పావుతక్కువ రెండు శేర్లు మారిన కాలాన్ని, నేటి పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ఏ రూపంలో అయినా ఫిత్రాలు చెల్లించవచ్చు. ఫిత్రాల వల్ల రెండు రకాల లాభాలున్నాయి. ఒకటి రోజాలను ఎంత నిష్టగా పాటించినా, మానవ సహజ బలహీనత వల్ల ఏవో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. వాటికి పరిహారంగా ఈ ఫిత్రాలు ఉపయోగపడతాయి. వీటి వల్ల రోజాలు పవిత్రతను, పరిపూర్ణతను సంతరించుకొని స్వీకార భాగ్యానికి నోచుకుంటాయి.

రెండు- ఫిత్రాల వల్ల సమాజంలోని పేద, బలహీన వర్గాలకు కాస్తంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. తద్వారా వారు కూడా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోగలుగుతారు. ఈ కారణంగానే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాన్ని 'తూమతుల్లిల్ మసాకీన్' అన్నారు. అంటే 'దీనులు, నిరుపేదల భృతి' అని అర్థం. అందుకే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాలను ఉపవాసులకే పరిమితం చేయకుండా, ఈ పరిధిని విస్తరించారు. అంటే ఉపవాసం ఉన్నా లేకపోయినా అందరూ ఫిత్రా చెల్లించాలి. కుటుంబంలో ఎంత మంది ఉంటే, వారందరి తరపున కుటుంబ యజమాని ఫిత్రా చెల్లించాలి. పండుగ నమాజు కంటే ముందు జన్మించిన శిశువు తరపున కూడా తల్లిదండ్రులు ఫిత్రా చెల్లించాలి. పండుగ కంటే ముందే ఈ బాధ్యత నేరవేర్చుకోవాలి. కనీసం ఒక వారమో, మూడు నాలుగు రోజుల ముందో చెల్లిస్తే లబ్ధిదారులు పండుగ సామగ్రి కొనుక్కోవడానికి వీలుగా ఉంటుంది. పండుగ సంతోషంలో అందరినీ భాగస్వాములను చేయడమే గదా అసలు ఉద్దేశ్యం. ఆహార పదార్థాలు, వస్త్రాలు, నగదు ఏ రూపంలో అయినా ఫిత్రా చెల్లించవచ్చు. కనుక పవిత్ర రమజాన్ మాసంలో చిత్తశుద్ధితో అన్ని రకాల ఆరాధనలు ఆచరిస్తూ, ఫిత్రాలను కూడా బాధ్యతాయుతంగా నెరవేర్చాలి. ఈ పవిత్ర నెలలో ఏదో ఒక రకంగా, ఎంతోకొంత ప్రయోజనం చేకూర్చి, తమ పరిధిలో కొందరి మోముపైనైనా చిరునవ్వులు చూడగలిగితే అంతకంటే మహా భాగ్యం ఇంకేముంటుంది. అల్లాహ్ అందరికీ రమజాన్ మాసాన్ని సద్వినియోగం చేసుకునే సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుందాం.

**"ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్,**

**మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు.. హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ.. ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫుల్ ఖురాన్, రేకుర్తి కరీంనగర్**

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం

**-అందె భాస్కరా చారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 29 :** భారత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం అని ఆపార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మంథని బాధ్యులు అందె భాస్కరాచారి అన్నారు. శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలో మంథని మండలం పార్టీ అధ్యక్షుడు మాదిరివేణ ఓదెలు అధ్యక్షతన ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మతకలహాలతో నెలకో ముఖ్యమంత్రి ని మారుస్తు పాలన గాలికొదిలేసిన సందర్భంలో పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ప్రగతి – ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి ఆటు పోట్లు సహజమే అని మొక్కవోని దీక్షతో పనిచేసే కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం మేనని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో సైతం అధికారంలోకి రావడానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు బుడుగు మహేష్, కమాన్ పూర్, మంథని-ముత్తారం, మలహర్,కాటారం,మహాదేవ పూర్, మహముత్తారం, పలిమెల మండలాలు అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, యుండి రాజమహేంద్ర, నారాయణ, మల్లారెడ్డి, సుశీల, ముక్తీశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 29 :** గోర్ బోలీ భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూలోకి చేర్చి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినందుకు,,,,,హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నవీన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బానోత్ రాజు నాయక్, ఏఎంసి చైర్మన్ రామ్ రెడ్డి నాయక్ లు మాట్లాడుతూ బంజారా జాతి అయిన లంబాడి భాషను లిపి రూపంలో భారత రాజ్యాంగంలో పొందుపరచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోర్ బోలి లంబాడ భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. భాషను తమ సంస్కృతి ని గుర్తించినందుకుఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ లో మంత్రి జూపల్లి కృష్ణారావు అసెంబ్లీలో 20 నిమిషాల పాటు ప్రస్తావించిన విషయాలను తెలియ జేశారు. భారత దేశంలో 11 రాష్ట్రాలలో మాట్లాడే భాషగా ఉందని తెలిపారు. భారత దేశంలో లంబాడాలు మాట్లాడే భాష గోర్ బోలి ని లిపిగా గుర్తించడం రేవంత్ సర్కార్ మా సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవించిన గొప్ప రేవంత్ రెడ్డిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,, నాయకులు అనవేణి రవి, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మెఢె శ్రీనివాస్ యాదవ్ గంట లక్ష్మీ బుచ్చా గౌడ్, అంతర్వెల గోపాల్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్,జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ నాయక్, చందర్ నాయక్,అమర్ సింగ్ దారావత్ రాజునాయక్ ప్రశాంత్ నాయక్ శీను నాయక్ అజ్మీర శీను నాయక్ గణేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ గణపతి నాయక్, రమేష్ నాయక్ గంట వెంకటేష్ గౌడు,పరుశు రాములు,రవి, అనిల్ పాల్గొన్నారు

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 29 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలకు, యునిమొని సంస్థ ఎల్లారెడ్డి పేట శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ ను శనివారం వితరణ చేశారు. యునిమొని జోనల్ మేనేజర్ టి. శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ మేనేజర్ డి. రాజేంద్రప్రసాద్, ఎల్లారెడ్డిపేట శాఖ మేనేజర్ వి. శంకర్ హాజరై మాట్లాడారు. కంపెనీ అందిస్తున్న సేవలను వివరించారు. సిఎస్ఆర్ నిధుల నుంచి ఈ విరాళం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణహరి, ఉపాధ్యాయులు గోపాలరెడ్డి, శ్రీనివాస్, భాస్కర్ రావు, భాస్కర్, ఆశ్లేష, ఆనంద్, నాగరాణి, నారాయణ, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లేట్ చికెన్ పూరి 40 రూపాయలే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 29 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ నూతనంగా ప్రారంభించి చికెన్ కర్రీతో ప్లేట్ పూరిని కస్టమర్లకు 40 రూపాయలకే అందిస్తున్నారు. దీంతో కస్టమర్లు టిఫిన్ చేసేందుకు అన్నపూర్ణ టిఫిన్ సెంటర్కు వెళ్లి చికెన్ కర్రీతో ప్లేట్ పూరిని తింటూ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. పలువురు కస్టమర్లు మాట్లాడుతూ చికెన్ కర్రీతో ప్లేట్ పూరిని ఇవ్వడం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో పలు టిఫిన్ సెంటర్ల యజమానులు ప్లేట్ టిఫిన్ 35 రూపాయలకు కస్టమర్లకు అందజేస్తుండగా ఈయన మాత్రం చికెన్తో ప్లేట్ పూరి టిఫెన్ నలభై రూపాయలకు ఇవ్వడంతో ఆయనకు గిరాకి విపరీతంగా పెరిగింది.

## అంబరాన్నంటిన ఉగాది ముందస్తు వేడుకలు

**-మండలంలోని వివిధ పాఠశాలలో ఘనంగా ఉగాది సంబరాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 29 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. అంబరాన్నంటిన సంబరంతో ఉగాది పచ్చడి ,సిరా ని తయారుచేసి ఉగాది పర్వదినం యొక్క ప్రత్యేకతను విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు తీపిదనం గల సిరాను ఆరగించి,షడ్రుచుల పచ్చడి రుచిని మనసారా చవి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ గారు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.



# యూనివర్సల్ ఐఐటి పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 29 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం, ఘన్యాం దాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్" లో వైభవంగా జరిగిన ముందస్తు ఉగాది" వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు .ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని శనివారం రోజున "యూనివర్సల్ " పాఠశాలలో ఉగాది సంబరాలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో




అలంకరించుకుని చైత్రమాసంలో "రాబోయే" విశ్వావసు" నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉగాది పచ్చడి, భక్షాలు, ప్రాయసం, పండివంటలు తయారు చేసి అంధరికి పంచారు. విద్యార్థులు వారి ఉపసాసం లో ఉగాది పచ్చడిలోని షడ్రుచులైన తీపి, పులుపు, చేదు, కారం, వగరు, ఉప్పు లాంటి రుచుల లాగే మన జీవితంలో కూడా సంతోషం, దుఃఖం, బాధ, నవ్వు, చమత్కారం అన్నే ఉంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ లక్ష్యం చరడమే దీని పరమార్థం అని వివరించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గౌరవనీయులు ఇస్మాయిల్ ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ మాట్లాడుత ప్రతీ పండుగ ఒక సందేశాన్ని ఇస్తుందనీ అన్ని పండుగలు అందరం కలిసి జరుపుకోవాలని విద్యార్థులకు వారి అమూల్య సందేశాన్ని అందించారు. ఈ ఉపాధ్యాయులు పాల్గొనారు . పాఠశాల ప్రాంగణం కొత్త స కొత్త సంవత్సరానికి స్వాగతం గా శోభాయమానంగా వెల్లివిరిసింది.

# సాలెహ్ నగర్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలన

**-పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.. ఎంఐఎం నేతలు, ఈద్గా ముతవల్లి**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, కొత్తపల్లి మార్చ్ 29 :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం సాలెహ్ నగర్ ఈద్గా వద్ద నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మున్సిపల్ ఈఈ శ్రీనివాస్ లతో కలిసి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, ఈద్గా ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈద్ నమాజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈద్-ఉల్-ఫితర్ రమజాన్ నమాజ్ ఆచరించేం దుకు సుమారు 25వేల మంది పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేస్తున్న ఏర్పాట్లు, వసతులు అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని, గులాం అహ్మద్ హుస్సేన్, ముతవల్లి షేక్ అబూ బకర్ ఖాలీద్, అబ్బాస్ సమీలు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఆరుచోట్ల ఈద్గాల వద్ద ఎంఐఎం పార్టీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని గులాం అహ్మద్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల అధికారులు నమాజ్ ఆచరించేందుకు



వచ్చే వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, షామియానాలతోపాటు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రత్యేకంగా ఆర్టిసి వర్క్ షాప్ వరకు సౌండ్ సిస్టం వినిపించేలా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఖమరుద్దీన్, నాయకులు అబ్దుల్లా ఖాన్, యునూస్, ఎస్సార్ డెకోరేటర్స్ యజమానులు రిజ్వాన్, షాకిర్, మున్సిపల్ అధికారులు లచ్చిరెడ్డి, సల్మాన్, ఖాలీద్, బీఆర్ఎస్ నాయకులు మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరులో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 29 : కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలలో శనివారం ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. అనంతరం ఉగాది పచ్చడిని ఉపాధ్యాయులందరూ తయారు చేయగా ఇంటి నుంచి పిండివంటలను తీసుకొచ్చారు. అంతకు ముందు ఈ వేడుకలను మానేరు



విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంవత్సరాదికి ఉగాది పండుగ స్వాగతం పలుకుతుందని అన్నారు. విద్యార్థులు, రైతులు, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులకు ఉగాది పచ్చడి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ కదారి సునీత రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్త దానం చేసిన యువకుడు

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 29 :** పట్టణంలోని శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుస్మిత అను మహిళకి అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తాన్ని ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా పెగ్గర్ల గ్రామానికి చెందిన ఆక్టివ్ డోనర్ చెన్నవేని భానుచందర్ కి సమాచారం తెలుపగ భానుచందర్ వెంటనే స్పందించి మెట్ పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యంత అరుదుగా దొరికే రక్తం కాబట్టి అత్యవసర సమయంలో స్పందించి రక్త దానం చేసిన భానుచందర్ ని శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తెలంగాణ ప్రాణదాతల సముహం - బాబుజన్, సామాజిక సేవకులు ఉదయ్ కుమార్, గోవర్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ , కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి



పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబద్దీన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ - సుర్గి శ్రీనివాస్, జనహితం స్వచ్ఛంద సంస్థ - జెడి సుమన్, టీం ఎస్ ఎం ఎస్ అఖిల్, కుర్మా తిరుపతి ఫౌండేషన్ -తిరుపతి, రంజిత్, మహేష్ తదితరులు అభినందించారు.

# బాధిత కుటుంబాలకు గుండారపు కృష్ణారెడ్డి పరమర్శ





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 29 :** గంధరావుపేట మండలం నాగం పేట గ్రామ మాజీ సర్పంచ్ సుజాత, నర్మల గ్రామానికి చెందిన పురం సత్యం రావు ఇటీవల ఆనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శనివారం పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి దమ్మన్నపేట తాజా మాజీ ఉప సర్పంచ్ ఆరుట్ల అంజిరెడ్డి ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హసన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్, వర్ధంచందర్ కుటుంబాలను పరామర్శించిన యాదవ మహాసభ నేతలు



**చురకలు ప్రతినిధి,హనుమకొండ, మార్చి 29 :** ములుగు జిల్లా కేంద్రంలోని గొల్ల వాడలో గల తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్ కుటుంబ సభ్యులను, గోవిందరావు పేట మండలం పసర గ్రామంలో యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధంచందర్ రాజ్ తల్లి పరమ పదించడంతో రాష్ట్ర అధ్యక్షులు కురాకుల నాగభూషణం యాదవ్, ప్రధాన కార్యదర్శి యేష బోయిన సాంబయ్య పరామర్శించి వారిని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఇటీవల సాగర్ యాదవ్ తండ్రి పరమ పదించడం శుక్రవారం రోజున నాగభూషణం యాదవ్ ఉమ్మడి జిల్లా లోని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దేవన బోయిన కుమార్ యాదవ్, యేల్పుల కన్నయ్య యాదవ్, జున్ను సురేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు బోల్ల చంద్రమౌళి యాదవ్, కోరే రవి యాదవ్, జిల్లా ప్రధాన బాధ్యులతో పాటు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బారి మాల్సూరు యాదవ్, ఫోర్త్ ఎంప్లాయిస్ అధ్యక్షులు లింగయ్య యాదవ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అగ్నివీర్‌కు లక్ష్మీపూర్ యువకుడి ఎంపిక

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళ పల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన యువకుడు వట్టిమల్ల సాయితేజ అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. సాధారణ కుటుంబానికి చెందిన వట్టిమల్ల సాయితేజ స్థానికంగానే విద్యను పూర్తి చేశారు. తల్లిదండ్రులు లక్ష్మణ్ , రాణి లు వ్యవసాయ పనులు చేస్తూ కుమారుడిని చదివిపించారు. దీంతో పాటు లక్ష్మణ్ స్కూల్ కు ఆటో నడిపేవాడు. తల్లిదండ్రుల కష్టాన్ని చేస్తూ పెరిగిన సాయితేజ భారతదేశ సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో సాయితేజ గత రెండేళ్ళుగా కరీంనగర్ లో ఉంటూ శిక్షణ పొందుతున్నాడు. ఇటీవలే ప్రకటించిన అగ్నివీర్ జనరల్ డ్యూటీ కేటగిరి ఫలితాల్లో ప్రతిభకనబరిచి తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. అగ్నివీర్ కు ఎంపికైన యువకుడు సాయితేజ ను గ్రామ యువకులు,పెద్దలు అభినందనలు తెలిపారు.



# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం




**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మార్చి, 29 :** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు రూరల్ సబ్ డివిజన్ నేర సమీక్ష సమావేశం శనివారంనాడు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నిర్వహించారు.ఈ సందర్బంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం ను సరైన పద్దతిలో అవలంభించాలన్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు వారి వారి పరిధిలోని పోలీసు స్టేషన్లను తరుచూ సందర్శిస్తూ వారి పనితీరును పర్యవేక్షించాలన్నారు. డివిజన్ ల వారీగా ఏసీపీ అధికారులు డివిజన్ స్థాయిలో ప్రతినెల నేర సమీక్షలు నిర్వహించాలన్నారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆకస్మాత్తుగా తలెత్తే శాంతి భద్రతల సమస్యలను పరిష్కరించేందుకు సరైన లాఠీ,హెల్మెట్ మొదలగు వాటిని ఎల్లపుడు కలిగి వుండి సంసిద్ధంగా వుండలన్నారు.ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీసు స్టేషన్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీసుస్టేషన్ మరియు పరిసరాలు కనీస శుభ్రతను పాటించేలా చూడాలన్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పట్టుబడి పోలీసు స్టేషన్లలో వదిలివేయబడిన వాహనాలను వేలం వేయుటకు పై అధికారులకు తెలపాలన్నారు.రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్లు మొదలుగు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. డివిజన్ మొత్తాన్ని సెక్టార్లుగా విభజించాలని ప్రతి సెక్టార్ కి గాను ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్ లను ఇంచార్జ్ అధికారులుగా నియమిం చాలని, తిరిగిసెక్టార్లను, ఒకే మార్గంలో వుండే రెండు మూడు గ్రామాలని కలిపి సబ్ సెక్టర్లుగా విభజించి వాటికి పోలీసు కానిస్టేబుళ్లను కేటాయించాలని సూచించారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవడం తోపాటు ప్రజలకు సేవలందించగలమన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. గంజాయిని నిర్మూలించేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా స్థానిక పాఠశాల, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ లోని పోలీసుస్టేషన్లకు మరియు అధికారులకు ప్రభుత్వం కేటాయించిన వాహనాలను ఆయన తనిఖీ చేసారు. వాహనాలను సక్రమంగా వాడుకోవాలన్నారు. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ అందించాలన్నారు.రానున్న రోజుల్లో వచ్చే పండుగలైన రంజాన్, శ్రీరామ నవమి మరియు హనుమాన్ జయంతి దృష్ట్యా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు తో పాటు తగిన భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపీఎస్ , కొత్త పల్లి ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న వసుంధర ఐపీఎస్,ఇన్స్పెక్టర్లు ప్రదీప్(రూరల్), ప్రకాష్ (చొప్పదండి), స్వామి (తిమ్మాపూర్ ) లక్ష్మీనారాయణ (మానకొండూర్) సంతోష్ కుమార్ (సీసీఆర్బి) ,డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్సై లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే పండుగలు స్నేహ పూర్వకంగా నిర్వహించుకోవాలి

**-శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించిన టౌన్ డివిజన్ పోలీసులు**

**-కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ**



**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, మార్చి, 29 :** రాబోయే పండుగలను కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ కోరారు. శనివారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు పలు మతాలకు చెందిన పెద్దలతో శాంతి సంక్షేమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రానున్న ఉగాది , రంజాన్ , శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్బంగా ప్రజలంతా పండుగలను కలిసిమెలిసి స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఇతర వర్గాలకు ఇబ్బందికలిగే విధంగా ఆకతాయిలు సామజిక మాధ్యమాల్లో పెట్టు పోస్టులను నమ్మవద్దని వాటిని వాస్తవాల కాదా గమనించాలని , అటువంటివి ఏదైనా దృష్టికి వస్తే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. ఇటువంటి చర్యలకు పాల్పడే బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ కరీంనగర్ వన్ టౌన్ , సృజన్ రెడ్డి కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇతర మత పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ వ్యాప్తంగా

# పదవి విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులు

**-ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికిన సీపీ గౌష్ ఆలం**




**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 29 :** కరీంనగర్ కమీషనరేట్ లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన కరీంనగర్ సీసీఎస్ నందు పనిచేస్తున్న ఏఎస్సై వీరయ్య 39 సంవత్సరాలు, గంగాధర పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న డి రమణారెడ్డి 39 సంవత్సరాలు,కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న ఎం బుచ్చయ్య 33 సంవత్సరాలు, సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శనివారంనాడు పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు పోలీస్ కమీషనర్ పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కేకు కత్తిరించి టీడీపీ 43 ఏళ్ళ సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ అవతరించి 43వ సంవత్సరాలు గడిచిన సందర్భంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి రాజరాజేశ్వరి కిరాణం వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ అభిమానిసీనియర్ నాయకుడు రాయంచు సదాశివ్ ఆధ్వర్యం లో ఎన్ టి ఆర్ అభిమానులు కేకు కత్తిరించి, స్వీట్ల పంపిణీ చేశారు.దివంగత ముఖ్యమంత్రి ఎన్ టీ ఆర్ సేవలను కొనియా డారు, ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ నాయకులు సము ద్రాలరమేష్ గుప్తా,స్వామి, సత్య నారాయణ,ఎన్టీఆర్ అభిమాను లు చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించండి

**-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 29 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి అభివృద్ధిలో శ్రీధర్ బాబు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద అద్దె భవనంలో ఇరుకు భవనంలో నడుస్తున్న లైబ్రరీని ఆయన సందర్శించారు. రోజువారీగా ఎందరు పాఠకులు వస్తున్నారని వివరాలు తెలపాలని మంత్రి శ్రీధర్ బాబు లైబ్రరీ ఇన్చార్జి మస్తాన్ బి ని అడిగి తెలుసుకున్నారు. గది చిన్న గా ఉందని పాఠకులు వచ్చిన సమయంలో పడకులకు అసౌకర్యంగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ భూమి స్థలాన్ని సేకరించాలని మంత్రి కోరారు. నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతుంద ని పాఠకుల కొరకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కలెక్టర్ కో య శ్రీహర్షణ ను సైతం భూములను మంత్రి కోరారు. అలాగే ఆయన వెంట మంథని ఆడియో సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 29 :** జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద శనివారం టీడీపీ శ్రేణులు టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టీడీపీ జెండాను ఆవిష్కరించి, ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమనారాయణ రెడ్డి,కొండ శ్రీధర్, ఓరుగంటి భార్గవ్ రాం, మంకిడి గంగాధర్, జున్ను మల్లయ్య, బత్తుల కొండయ్య, కందుకూరు తిరుపతి, ఉప్పుల రవి, డాక్టర్ కృష్ణ, నక్క లక్ష్మణ్, సాయిబుజన్,కాశీనాథం,తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న భూపల్లి జ్యోతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 29 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరి పల్లెకు చెందిన భూపాల జ్యోతి ఉగాది పురస్కారం మహిళ జ్యోతి అవార్డును అందుకున్నారు. కళాభారతిలో కరీం నగర్ కళాభారతిలో లో కే ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ విశ్వవిఖ్యాత హార్ట్ అండ్ కల్చరల్ అకాడమీ వారు ఈ అవార్డును అందజేశారు. ఉగాది పురస్కారాలు 2025 సంయుక్తంగా నిర్వహించిన ఇందులో ఉత్తమ మహిళా శక్తి అవార్డును ఆమె అందుకున్నారు.ప్రముఖ ఆయుర్వేద వనమూలికలనుపుణురాలు ఖమ్మం జిల్లా డాక్టర్ చీమల కోటేశ్వరి కార్యదర్శి ఎస్వీఆర్ వెంకటేష్ మరియు బ్యూటిషన్ రాధిక చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ముందుగా శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేయడం జరిగింది. కాగాజ్యోతి గతంలో శ్రీ ఆది వరహాస్వామి పాలయ డైరెక్టర్ గా ఉండి ఎన్నో సేవలు చేశారు. ప్రస్తుతం ఎవరికైనా ఆపద వచ్చిన సమయంలో ఆమె ఆదుకోవడమే ఆమె కర్తవ్యం అని అంటారు. జ్యోతి అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టోల్ ఫ్రీ నంబర్ 1912కు సంప్రదించాలని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 1912 టోల్ ఫ్రీ నంబర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల అన్నింటికీ పరిష్కారం 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందన్నారు.కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ నంబర్ సేవలు నిర్వహించబడుతున్నాయన్నారు.ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా



టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన,బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్,విద్యుత్ మీటర్ల మార్పు,అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు,క్యాటగిరి మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదుదారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలుపుతారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు.1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. సమీక్షా చేయడం వలన త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయాని వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావ డానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందన్నారు.అలాగే రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితి లో కూడా విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని తెలుపుతున్నామన్నారు. విద్యుత్ అధికారుల దృష్టి కి తప్పనిసరిగా విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు.

# అల్విదా రంజాన్‌పై ప్రత్యేక వ్యాసం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 29 :** అల్విదా మహే రంజాన్ ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ కు చెందిన సయ్యు జావిద్ పాషా వివరించారు.

తరలిపోతుంది మాహే రంజాన్

ఆకులు రాలిన చెట్టులా మనిషి పాపాలు రాలి పోతాయి

కురిసే వాన చినుకుల్లా ఉపవాసికి వరాలు వడ్డించే వసంతంలా..

అమ్మ ప్రేమలా దైవం కుమ్మరించిన పుణ్య ఫలాలు ఎన్నెన్నో...

జకాత్ ఫిత్రా కోసం డబ్బులు ఉన్నవాళ్లు పేదోళ్ల ఇంటి వైపు అడుగులు వేస్తూ తలుపు తట్టినా సందర్భాలు ఎన్నో...

పేదవాడి ఆకలి దప్పికను అనుభవించిన అనుభవం ఎంతెంతో...

కష్టాల నుండి విముక్తి కోసం దువా చేస్తూ కన్నుల నుండి జారిన పవిత్రమైన కన్నీటి సిరులు ఎన్నో..

ఓపికతో మనల్ని మనం జయించిన అనుభవాలు ఎన్నో ...

కాలం నేర్పినా క్రమశిక్షణ ఎంతో..



పేదవాడు ధనవంతుడుఅంటూ తేడా లేకుండా సాగిన సమానత్వం ఎంతో ..

నమ్మకము విశ్వాసము మంచి నడవడిక నేర్పించెను . .

మనస్సులోని మలినాలు అన్ని పోయి

మంచి మనస్సున్న మనషిగా మార్చెను ఈ రంజాన్ మధుమాసం..

జీవితాంతం ఎలాంటి స్వార్థం లేకుండా సహాయం చేయడం నేర్పించి మానవత్వం ఉన్న మంచిగా మనిషిగా తీర్చిదిద్ది తరలి తరలి వెళ్ళిపోతుంది.అల్విదా మహే రంజాన్.

# సీనియర్ సిటీజేన్స్ ముందస్తు ఉగాది సంబరాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 29 :** విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఉగాది పచ్చడి,బూరెలు పంపిణీ చేశారు .సీనియర్ సిటీజెన్లకు విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లాలోని 22 మంది వివిధ మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులకు ఉగాది పురస్కారాలు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్



కందుకూరి కృష్ణా రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,.ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం ,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి,ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.దేవరెడ్డి, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగ రావు, నాయకులు దేవేందర్ రావు, నారాయణ,సింగం గంగాధర్, రాధ,జలజ,విజయలక్ష్మి, ,జిల్లా,డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గల్ఫ్ భరోసా డాక్యుమెంటరీని విడుదల చేసిన సీఎం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గల్ఫ్ కార్మికుల సాంఘిక భద్రత, సంక్షేమం, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి



ప్రవాసీ మిత్ర ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన రేవంత్ సర్కార్ – గల్ఫ్ భరోసా అనే మినీ డాక్యుమెంటరీని శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి విడుదల చేశారు. చిత్ర బృందం ఇటీవల ఉత్తర తెలంగాణ లోని పలు గ్రామాలలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలను, కొందరు ప్రవాసీ కార్మికులు, నాయకుల అభిప్రాయాలను చిత్రీకరించారు. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం పొందిన గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యుల అభిప్రాయాలను ఈ డాక్యుమెంటరీలో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాత, గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి, డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించిన ప్రముఖ చలనచిత్ర దర్శకులు పి. సునీల్ కుమార్ రెడ్డి, నిర్మాణ సహకారం అందించిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు, కెమెరామెన్ పి.ఎల్.కె. రెడ్డి, ఎడిటర్ వి. కళ్యాణ్ కుమార్, సౌదీ ఎన్నారై మహ్మద్ జబ్బార్ లు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ ప్రారంభం

## -312 మందికి రూ.3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 29 :** జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ జగిత్యాల జిల్లా స్థాయి సన్నాహక సమావేశంను శనివారం నిర్వహించారు.భారత రాజ్యంగాన్ని రక్షించాలని, అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలని జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టింది. జిల్లా పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీపీసీసీ ప్రతినిధి అవేజ్, రుద్ర సంతోష్ హాజరయ్యారు. సంవిధాన రక్షణ కోసం,హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమ నిర్వహణను వివరించారు.జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్ళాలని సూచించారు. భారత సంవిధాన రక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ప్రజల హక్కులను కాపాడేందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రజల గొంతుకగా నిలిచానని, పార్టీని బలోపేతం చేయడంలో కృషి చేశానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ భారత సంవిధాన రక్షణ అందరి బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కత్తి వెంకట స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సేవలు రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ కి అవసరమని, అధిష్టానం దృష్టికి సైతం తీసుకెళ్లామన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 312 మందికి రూ.3కోట్ల 10 లక్షల 2 వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.



## వేసవి సెలవుల్లో

# టీచర్ల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 29 :** వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి



ఆనంద్ రావు అన్నారు. కోడిమ్యాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పాయపల్లె గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు పదవి విరమణ సన్మాన మహోత్సవం లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల తో సహా మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయులు అందరికీ మే నెల లో బదిలీలు పదోన్నతులు కల్పించాలని కోరారు. పాఠశాల పని దినాలకు ఇబ్బంది కలగకుండా విద్యార్థులకు నష్టం జరగకుండా షెడ్యూల్ ని రూపొందించి వేసవి సెలవుల లో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు 37 సంవత్సరాలుగా స్కూల్ అసిస్టెంట్ గా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారని సేవే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎనలేని సేవలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పాఠశాల ప్రధానోపాధ్యాలు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పుష్పలత, పి ఆర్ టి యు టి ఎస్ మండల నాయకులు శ్రీనివాస్, ప్రభుదాస్, విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 29 :** బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలోని ఒడ్డేర కాలనీలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నిధులు మంజూరు చేయగా శనివారం ఎంజియన్‌ఈజిఎస్ రూ.5 లక్షల నిదులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ పర్వతం రమేష్, కాలనీవాసులు,గ్రామ ప్రజలు గౌరవ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.